

క్రైస్తవ మాసపత్రిక
కృపా వాక్యము
www.preachers training school.in
ఆగష్టు
2025

Editor:
**Dr. K.G. Kumar,** Founder, President & Director, Preachers Training Schools

ఈ సంచికలో . . .

1. ఊరక కూర్చుండుట - పి. చంద్రశేఖర్

2. లోబడి యుండుడి - డి. శ్రీధరరావు

3. ఓ జీవన నేస్తమా జాగ్రత్త ! - 142 - కె. సంధ్యారాణి

4. MANIFESTED - కె.జి. కుమార్

**OWNERSHIP INFORMATION:**

| | | |
|---|---|---|
| Publisher | : | Dr. K.G. Kumar |
| Printer | : | Mr. G. Venkateswarao |
| Owner | : | Dr. K.G. Kumar |
| Printing Press | : | Near Pindala Tank<br>Jawahar Street<br>Kakinada-533003 |
| Place of Publication | : | Turangi, Kakinada-533 016<br>D.No.7-113, Ravindranagar,<br>Turangi, Kakinada-533 016,<br>E.G.Dist., A.P., |
| Periodicity of Publication<br>& Language | : | Monthly, Telugu & English |
| Nationality | : | Indian |

సింగిల్ కాపీ : 20/- సంవత్సరపు చందా : 200/- జీవితకాలపు చందా : 1500/-

మీచందాను ఈ దిగువ బ్యాంకు అకౌంట్కైనను పంపవచ్చును

**ది సౌత్ ఇండియన్ బ్యాంక్, కాకినాడ**

RTGS Code: SIBL0000126 , అకౌంట్ నెం. 0126053000006977

ఫోన్ పే నెం. 9441754711

కృపావాక్యము మాసపత్రిక కావలసినవారు చందా పంపవలసిన చిరునామా

ఎడిటర్, కృపావాక్యము cell: 9849031095, 9441754711
రవీంద్రనగర్, తూరంగి
కాకినాడ-533016, తూ.గో.జిల్లా, ఆం.ప్ర., ఫోన్: 2342125
Email: kedarisetti_2000@yahoo.com
Website: www.preacherstrainingschool.in

క్రైస్తవవార్తావాణి

CHURCH OF CHRIST

Pleading for the Unity of Brotherhood

క్రీస్తుసంఘము. మత్త. 16:18, ఎఫె. 1:22,23, కొల. 1:18,24, రోమా 16:16

సంపుటి 28 ఆగస్టు 2025 సంచిక 8

## ఊరక కూర్చుండుట

పి. చంద్రశేఖర్, M.A., B.D.
PT School 9666526240

అహాబు కుమారుడైన యెహోరాము ఇశ్రాయేలీయులకు రాజైయుండగా (2 రాజు. 9:29) సిరియా రాజైన బెన్హదదు తన సైన్యమంతటిని సమకూర్చుకొని వచ్చి షోమ్రోనునకు ముట్టడి వేసెను. అప్పుడు షోమ్రోనులో గొప్ప క్షామము కలిగియుండగా గాడిదయొక్క తల ఎనుబది రూపాయలకును, అరపావు పావురపురెట్ట అయిదు రూపాయలకును అమ్మబడెను; వారు అంత కఠినముగా ముట్టడివేసియుండిరి (2 రాజు. 6:24-25). బిడ్డలను భక్షించునంతటి క్షామము షోమ్రోనులో ఉండెను. షాపాతు కుమారుడైన ఎలీషా ద్వారా ఇశ్రాయేలు రాజైన యెహోరాముతో ఇట్లనెను. యెహోవా మాట ఆలకించుము, యెహోవా సెలవిచ్చినదేమనగా- రేపు ఈ వేళకు షోమ్రోను (సమరయ) ద్వారమందు రూపాయి ఒకటింటికి ఒక మానిక సన్నని పిండియు, రూపాయి ఒకటింటికి రెండు మానికల యవలును అమ్మబడును. అందుకు రాజుయొద్దనున్న ఒక అధిపతి దేవుని మాటలయందు విశ్వాసముంచలేదు. ఆ అధిపతి యెహోవా ఆకాశమందు కిటికీలు తెరచినను ఆలాగు జరుగునా అని దైవజనునికి ప్రత్యుత్తరమీయగా అతడు (ఎలీషా ప్రవక్త) నీవు కన్నులారా దానిని చూచెదవు గాని దానిని తినకుందువని అతనితో చెప్పెను (2 రాజు. 7:1-2).

అప్పుడు పట్టణపు గుమ్మమునొద్ద నలుగురు కుష్ఠురోగులుండగా వారు ఒకరినొకరు చూచి మనము చచ్చిపోవువరకు ఇచ్చట ఎందుకు కూర్చుండవలెను? పట్టణములోనికి పోవుదమనుకొంటిమా పట్టణమందు క్షామమున్నందున అచ్చట చచ్చిపోదుము; ఇచ్చట ఊరక కూర్చున్నను ఇచ్చటను చచ్చిపోదుము; పదండి, సిరియనుల దండుపేటలోనికి, పోవుదము రండి, వారు మనలను బ్రతుకనిచ్చిన బ్రదుకుదుము, మనలను చంపిన చత్తుము అని చెప్పుకొని సందెచీకటియందు సిరియనుల దండుపేటలోనికి పోవలెనని లేచి, సిరియనుల దండు వెలుపలి భాగము నొద్దకు రాగా అచ్చట ఎవరును కనబడకపోయిరి. యెహోవా రథము ధ్వనియు, గుఱ్ఱముల ధ్వనియు గొప్ప సమూహపు ధ్వనియు సిరియనుల దండునకు వినబడునట్లు చేయగా వారు- మనమీదికి వచ్చుటకై ఇశ్రాయేలు రాజు హిత్తీయుల రాజులకును ఐగుప్తీయుల రాజులకును బత్తెమిచ్చియున్నాడని సిరియనులు ఒకరితో నొకడు చెప్పుకొని లేచి తమ గుడారములలోనైనను గుఱ్ఱములలోనైనను గాడిదలలోనైనను దండుపేటలో నున్నవాటిలోనైనను ఏమియు తీసికొనకయే తమ ప్రాణములు రక్షించుకొనుట చాలుననుకొని, సందెచీకటిని ఉన్నది ఉన్నట్లుగా దండుపేట విడిచి పారిపోయి యుండిరి. కాబట్టి (ఆ నలుగురు) కుష్ఠురోగులు దండుపేట వెలుపటి భాగమునొద్దకు వచ్చి యొక గుడారము జొచ్చి భోజనపానములు చేసి, అచ్చటనుండి వెండి బంగారములను బట్టలను ఎత్తుకొనిపోయి దాచిపెట్టి, తిరిగివచ్చి మరియొక గుడారముజొచ్చి అచ్చట నుండి సొమ్ము ఎత్తుకొనిపోయి దాచిపెట్టిరి. వారు (నలుగురు కుష్ఠురోగులు) మనము చేయునది మంచిపని కాదు, నేటిదినము శుభవార్తమానముగల దినము, మనము ఊరకొననేల? తెల్లవారువరకు మనము ఇచ్చట నుండిన యెడల ఏదైన ఒక అపాయము మనకు సంభవించును గనుక మనము వెళ్లి రాజు ఇంటివారితో సంగతి తెలియజెప్పుదము రండని ఒకరితో నొకరు చెప్పుకొనిరి (2 రాజు. 7:3-9).

ప్రియమైన కృపావాక్య పాఠకులారా మీకు శుభములు దేవుడైన యెహోవా తూర్పున ఏదెనులో ఒక తోట వేసి తాను నిర్మించిన నరుని దానిలో ఉంచెను. దేవుడు తాను నిర్మించిన ఆదాము హవ్వలు ఊరక కూర్చుండుట ఆయనకిష్టము లేదు. కనుక వారికి పనిని అప్పగించెను. మరియు దేవుడైన యెహోవా నరుని

తీసికొని ఏదెను తోటను సేద్యపరచుటకును దానిని కాచుటకను దానిలో ఉంచెను (ఆది. 2:8,15). 2 రాజులు 7వ అధ్యాయములో గల నలుగురు కుష్ఠరోగులు మనము ఇచ్చట ఊరక కూర్చుండుట మంచిది కాదు అని నిర్ణయము తీసుకొనిరి. ఈ నలుగురు కుష్ఠరోగుల నుండి మనము ఈనాడు నేర్చుకొనవలసిన ఐదు పాఠములు కలవు.

1. <u>శుభవార్తమానము అందించుట మా బాధ్యత కాదు అనివారనుకొనలేదు</u>:- "వారు మనము చేయునది మంచి పని కాదు, నేటి దినము శుభవర్తమానముగల దినము, మనము ఊరకొననేల"? (2 రాజు. 7:9). నేడు మనము నశించిపోవుచున్న లోకములోనికి శుభవార్త యేసుక్రీస్తు మరణ, సమాధి పునరుత్థానము గూర్చి ప్రకటించవలసిన బాధ్యత ప్రతి క్రైస్తవుని లేక ప్రతి క్రైస్తవురాలిపై ఉన్నది. "నేను సువార్తను ప్రకటించుచున్నను నాకు అతిశయకారణము లేదు. సువార్తను ప్రకటింపవలసిన భారము నామీద మోపబడియున్నది. అయ్యో, నేను సువార్తను ప్రకటింపకపోయిన యెడల నాకు శ్రమ" అని (1 కొరి. 9:16) అపొస్తలుడైన పౌలు కొరింథీయులకు చెప్పెను. "అగ్నిలోనుండి లాగినట్టు కొందరిని రక్షించుడి" (యూదా 23 వచనము), "గ్రీసు దేశస్థులకును గ్రీసుదేశస్థులు కానివారికిని, జ్ఞానులకును మూఢులకును నేను ఋణస్థుడను. కాగ నావలనైనంతమట్టుకు రోమాలోని మీకును సువార్త ప్రకటించుటకు సిద్ధముగా ఉన్నాను. సువార్తను గూర్చి నేను సిగ్గుపడువాడను కాను, ఏలయనగా నమ్ము ప్రతివానికి, మొదట యూదునికి, గ్రీసుదేశస్థునికి కూడ రక్షణ కలుగజేయుటకు అది దేవుని శక్తియై యున్నది" (రోమా 1:14-16). ఆనాడు ఆ నలుగురు కుష్ఠరోగులు సిరియా సైన్యపు గుడారములలో ఆహారము, ద్రవ్యము కలదు అను శుభసమాచారమును ఇశ్రాయేలు రాజు ఇంటికి వర్తమానము తెలియజేయుట మా బాధ్యత అని వారు భావించిరి. క్షామములోనున్న ప్రజలకు ఆహారమును గూర్చిన సమాచారము అందించి, వారు మేలు అనుభవించిరి.

2. <u>శుభవర్తమానము చెప్పుట మాకు చేతకాదు అని నలుగురు కుష్ఠరోగులు అనుకొనలేదు</u>:- "వారు వచ్చి పట్టణపు ద్వారపాలకుని పిలిచి మేము సిరియనుల దండుపేటకు పోతిమి. అచ్చట ఏ మనిషియు కనబడలేదు, మనిషి చప్పుడైనను

లేదు. కట్టబడిన గుఱ్ఱములను కట్టబడిన గాడిదలును ఉన్నవి గాని గుడారముల దగ్గర ఎవరును లేరని వానితో చెప్పిరి" (2 రాజు. 7:10). మనలో కొంతమంది క్రైస్తవులు దేవుని సువార్తను అందించుట మాకు చేతకాదు అందుకు మేము అర్హులము కాదు. సువార్త ప్రకటించుటకు తగిన యోగ్యత మాకు లేదు అని తప్పించుకొందురు కాని దేవుని వాక్యము ఈలాగు సెలవిచ్చుచున్నది.

"సహోదరులారా, మిమ్మును పిలిచిన పిలుపును చూడుడి. మీలో లోకరీతిని జ్ఞానులైనను, ఘనులైనను, గొప్పవంశము వారైనను అనేకులు పిలువబడలేదు గాని ఏ శరీరియు దేవుని యెదుట అతిశయింపకుండునట్లు, జ్ఞానులను సిగ్గుపరచుటకు లోకములోనుండు వెఱ్ఱివారిని దేవుడు ఏర్పరచుకొనియున్నాడు. బలవంతులైన వారిని సిగ్గుపరచుటకు లోకములో బలహీనులైనవారిని దేవుడు ఏర్పరచుకొనియున్నాడు. ఎన్నికైనవారిని వ్యర్థము చేయుటకు లోకములో నీచులైనవారిని, తృణీకరింపబడినవారిని, ఎన్నికలేనివారిని దేవుడు ఏర్పరచుకొనియున్నాడు" (1 కొరి. 1:26-30) (లూకా 21:14). సువార్త బోధించు బాధ్యత దేవుడు అందరికి ఇచ్చెను. ఏ భేదము లేదు (గల. 3:28).

3. <u>మేము చెప్పకపోయినను రాజు ఏదో రీతిగా తెలిసికొనగలడు అని ఆ నలుగురు కుష్ఠురోగులు అనుకొనలేదు</u>:- నలుగురు కుష్టురోగులు సిరియనులు పారిపోయిన సంగతిని వీరు రాజు ఇంటివారికి తెలియజేయకపోయినచో షోమ్రోనులోని ప్రజలు క్షామముచేత నశించియుందురు (2 రాజు. 7:11-12). "వారు విశ్వసింపనివానికి ఎట్లు ప్రార్థన చేయుదురు? విననివానిని ఎట్లు విశ్వసించుదురు? ప్రకటించువాడు లేకుండా వారెట్లు విందురు? ప్రకటించువారు పంపబడని యెడల ఎట్లు ప్రకటించుదురు? ఇందు విషయమై ఉత్తమమైనవాటిని గూర్చిన సువార్త ప్రకటించువారి పాదములెంతో సుందరమైనవి (రోమా 10:14). ప్రియమిత్రులారా మీలో ఎవరైన బోధకులు కాగోరువారు బైబిల్ తర్ఫీదు తప్పక పొందవలెను. మీరు మంచి సువార్తికులుగా తర్ఫీదు పొందగోరినచో కాకినాడ, తూరంగినందు డా॥కె.జి.కుమార్‌గారి సారధ్యములో 50 సం॥ల నుండి నడిపించబడుచున్న పి.టి.స్కూల్ కలదు. ఆలస్యము చేయక వెంటనే వారిని సంప్రదించండి.

4. <u>నలుగురు కుష్ఠురోగులు నిజముగా చనిపోలేదు</u>:- నేడు ప్రభువునందు

విశ్వసించనివారు. సువార్త విననివారు, ఆయన సువార్తకు లోబడని అన్యజనులు శరీరరీత్యా మరణించుట లేదు. కానీ ఆత్మీయముగా వారు చచ్చినవారే. భౌతిక సంపదలు, భోగభాగ్యములు, అనేకమైన మంచి వసతులు వారు కల్గియుండ వచ్చును. కాని వారు ఆత్మీయముగా పాపము చేయుటవలన చచ్చినవారు. "మీ అపరాధములచేతను పాపములచేతను మీరు చచ్చినవారై యుండగా, ఆయన (దేవుడు) మిమ్మును (అన్యులు) క్రీస్తుతో కూడ బ్రతికించెను" (ఎఫె. 2:1, ప్రక. 21:8).

5. **తెల్లవారువరకు మనము కనిపెట్టుట మంచిది కాదు అని ఆ నలుగురు కుష్ఠరోగులు ఆలోచన చేసిరి:-** సాతాను ఎప్పుడూ దేవుని పనిచేయుటకు రేపు రేపు అని వాయిదాలు వేయించును. ఒక పాపి రక్షింపబడుటకు చేయవలసిన ఐదు పనులేవనగా (1) వినుట. రోమా 10:17 (2) విశ్వాసము. హెబ్రీ 11:1,6 (3) మారుమనస్సు. అపో.కా. 17:30 (4) ఒప్పుకోలు. రోమా 10:9-10 (5) బాప్తిస్మము. మార్కు 16:16 పైన పేర్కొనిన రక్షణ ప్రణాళిక వెంటనే చేయుమని దేవుడు నిన్ను ప్రోత్సహించుచున్నాడు రేపటికి వాయిదా వేయవద్దని దేవుని వాక్యము సెలవిచ్చుచున్నది.

"అనుకూల సమయమందు నీ మొరనాలకించితిని రక్షణ దినమందు నిన్ను ఆదుకొంటిని అని ఆయన చెప్పుచున్నాడు గదా! ఇదిగో ఇప్పుడే మిక్కిలి అనుకూలమైన సమయము, ఇదిగో ఇదే రక్షణ దినము" (2 కొరి. 6:2) (యోహా. 12:35). కనుక ప్రియులారా మనము ఊరక కూర్చుండక మన భౌతిక మరియు ఆత్మీయ జీవితము కొరకు ప్రయాసపడుదము. మీకందరికి నా ప్రేమపూర్వక వందనములు.

***

# లోబడి యుండుడి

ఓ. శ్రీధరరావు, M.A.,
PT School 9154927278

**మూలవాక్యము:** 1 పేతు. 2:13-17

**పరిచయము:**

ప్రభువునందు ప్రియులైన కృపావాక్యము పాఠకులకు ప్రభువైన యేసుక్రీస్తు నామమున వందనములు. దేవుని దయవలన అందరు బాగున్నారని తలంచుచున్నాము. 'లోబడుట' అనేది ప్రతివారు తప్పకుండా కలిగియుండవలసినది. లోబడుట ద్వారానే విధేయత సాధ్యము అవుతుంది.

## I. క్రైస్తవునిగా వేటికి లోబడాలి:

1. **దేవునికి లోబడాలి:** ద్వితీ. 13:4, 30:6 దేవుడు ఇశ్రాయేలీలకు ఆజ్ఞ ఇచ్చి యున్నాడు. యెహోవాకు లోబడి ఆయనకే భయపడి ఆయన ఆజ్ఞను అనుసరించి ఆయన మాట విని ఆయనను సేవించి ఆయనను హత్తుకొని యుండవలెను. దేవునికి లోబడి ఉండాలి అనే విధి మానవుని విధి. యాకోబు 4:7 అలాగున నేటి క్రైస్తవుడు దేవునికి లోబడి యుండాలి

2. **ప్రతి కట్టడకును లోబడాలి:** మనుష్యులు నియమించు ప్రతి కట్టడకును ప్రభువు నిమిత్తమై లోబడియుండుడి (1 పేతు. 2:13) అనగా పారంపర్యాచారము, వ్యవహారములు లోకసంబంధమైన విధులు విధానములు అని కాదు కాని ఉదా: రోడ్డుపై వెళ్లేవారు రోడ్డుకు ఎడమప్రక్కన నడువవలెను అనేది కట్టడ దానిని ప్రభుత్వమువారు నియమించారు అందువలన దేవునికి లోబడినట్లు కట్టడకు లోబడాలి. వాటిని అతిక్రమించకూడదు. అతిక్రమించినవారు శిక్షార్హులు.

3. **అధికారులకు లోబడాలి:** రోమా 13:1-7 ప్రతివాడును పై అధికారులకు లోబడియుండవలెను ఎందుకనగా దేవునివలన కలిగినది తప్ప మరి ఏ అధికారము లేదు. కావున అధికారమును ఎదిరించువాడు దేవుని

నియమమును ఎదిరించుచున్నాడు కావున భయము కలిగి దేవుని చిత్తము చొప్పున అధికారులకు లోబడుట క్రైస్తవునికి మంచిది. 1 పేతు. 2:14,18

4. **సంఘముకు లోబడాలి:** కొల. 1:18 సంఘము అను శరీరమునకు ఆయనే శిరస్సు అనగా క్రీస్తుప్రభువు శిరస్సు అయి యున్నాడు. కావున సంఘమునకు లోబడువాడు క్రీస్తుప్రభువు అధికారమును లోబడియున్నాడు. కొల. 1:19-22 వరకు చూచునప్పుడు సమస్త సృష్టిపై క్రీస్తు అధికారము చూడవచ్చును కావున మనము సంఘమునకు లోబడాలి. సమస్త సృష్టి ఆయనకు లోబడినది అనగా ప్రభువునకు.

5. **బోధకు లోబడియుండాలి:** యోహా. 8:31-32 తాను నమ్మిన యూదులలో మీరు నా వాక్యమందు నిలిచినవారైతే నిజముగా నాకు శిష్యులై యుందురు. వాక్యమందు నిలిచియుండాలి అంటే వాక్యమునకు లోబడాలి, అనగా బోధకు, బోధించు వాక్యమునకు అది సత్యమైతే యదార్థమైనది అయితే ప్రతివారు బోధకు లోబడాలి లోబడుటవలన మనము క్రీస్తునందు నిలిచినవారమగుదుము. సువార్త బోధించు బోధకుని లోబడియుండాలి సత్యము చెప్పువారి మన్నను త్రోసివేయకూడదు, వారిని ఎదిరించకూడదు. సామె. 1:8, 6:20

6. **సంఘపెద్దలకు లోబడియుండాలి:** హెబ్రీ 13:17 మీపైన నాయకులుగా ఉన్న వారు లెక్క ఒప్పచెప్పవలసినవారివలే మీ ఆత్మలను కాయుచున్నారు వారు దుఃఖముతోకాక ఆనందములో చేయునట్లు వారి మాట విని వారికి లోబడియుండుడి. నాయకులైనవారికి లోబడుట యుండుట దేవుని నియమమునకు లోబడినవాడు "క్రీస్తునందలి భయముతో ఒకనినొకడు లోబడియుండుడి" (ఎఫె. 5:21, 1 థెస్స. 5:12).

7. **సువార్తకు లోబడాలి:** సువార్తికుని ద్వారా సువార్త బోధింపబడుచున్నప్పుడు వినినవారు లోబడాలి (రోమా 10:17). సువార్తకు లోబడుట అనగా వాక్యమును విని, విశ్వసించి మారుమనస్సు పొంది పాపక్షమాపణ నిమిత్తము బాప్తిస్మము పొందాలి అప్పుడు మనము సువార్తకు లోబడినవారము అగుదుము. సువార్తకు లోబడుట ద్వారా మానవుని పాపమునకు క్షమాపణ కలుగుచున్నది.

అపొ॥ పౌలు రోమా 6:16లో ఈ విధముగా తెలియజేయుట మనము చూడవచ్చును. లోబడుటకు దేనికి మిమ్మును మీరు దాసులుగా అప్పగించుకొందురో అది చావు నిమిత్తము పాపమునకే గాని నీతి నిమిత్తముగా విధేయతకే గాని దీనికి మీరు లోబడుదురో దానికే దాసులగుదురని మీరెరుగరా? అని చెప్పెను. కావుని నీతి నిమిత్తము సువార్తకు లోబడాలి. సువార్త లోబడినప్పుడు క్రీస్తు నియమమునకు లోబడినవారమగుదుము. "సంఘము క్రీస్తునకు లోబడినట్టుగా భార్యలు కూడా ప్రతి విషయములోను తమ పురుషులకు లోబడవలెను" (ఎఫె. 5:24).

## II. <u>వేటికి లోబడకూడదు:</u>

1) సాతానుకు లోబడకూడదు. యాకో. 4:7
2) అబద్ధ బోధకు, తప్పుడు సిద్ధాంతములకు లోబడకూడదు. 2 యోహా. 1:9-10
3) ధనమునకు లోబడకూడదు. 1 తిమో. 6:10
4) పాపమునకు లోబడకూడదు (త్రాగుడు, జూదము, వ్యభిచారము మొదలగువాటికి) 1 పేతు. 4:2-4
5) ధర్మశాస్త్రమునకు లోబడకూడదు. కొల. 2:21, రోమా 8:71
6) సోమరితనము, బలహీనతలను లోబడకూడదు, లొంగిపోకూడదు. 2 కొరి. 12:9-10, హెబ్రీ 4:15
7) శరీరాశలకు లోబడకూడదు. 1 యోహా. 2:15
8) లోక, కుల విధానములకు లోబడరాదు. ఎఫె. 4:14

ప్రియసహోదరుడా, సహోదరి వేటికి లోబడుచున్నావు ? లోబడవలసినవాటికా? లేక లోబడకూడనివాటికా? గుర్తుంచుకో గమనించుకో. బోధించబడిన, తెలియజేయబడిన ప్రకారము నడుచుకోవాలని ప్రభువునిబట్టి కోరుచున్నాను. అట్టి సహాయము దేవుడు మన ప్రభువు అయిన యేసుక్రీస్తు ద్వారా మనకు చేయును గాక. ఆమెన్

అందరికి వందనములు

***

# ఓ జీవన నేస్తమా జాగ్రత్త!–142

కె. సంధ్యారాణి, B.A.
పి.టి.స్కూల్

కృపావాక్యము చదువరులకు నా హృదయపూర్వక వందనములు.

గత సంచికలో మనం సుంకరి మరియు పరిసయ్యుని గూర్చి చెప్పుకొనియున్నాము.

ఈ నెల కూడా ప్రార్థనను గూర్చి క్లుప్తముగా మరికొన్ని విషయములను నేర్చుకొందాము.

మరియు మీరు ప్రార్థనచేయునప్పుడు వేషధారులవలె ఉండవద్దు; మనుష్యులకు కనబడవలెనని సమాజమందిరములలోను వీధుల మూలలలోను నిలిచి ప్రార్థన చేయుట వారికిష్టము; వారు తమ ఫలము పొంది యున్నారని నిశ్చయముగా మీతో చెప్పుచున్నాను. నీవు ప్రార్థన చేయునప్పుడు , నీ గదిలోనికి వెళ్లి తలుపువేసి, రహస్యమందు చూచు నీ తండ్రి నీకు ప్రతి ఫలమిచ్చును. మరియు మీరు ప్రార్థన చేయునప్పుడు అన్యజనులవలె వ్యర్థమైన మాటలు వచింపవద్దు; విస్తరించి మాటలాడుట వలన తమ మనవి వినబడునని వారు తలంచుచున్నారు; మీరు వారివలె ఉండకుడి. మీరు మీ తండ్రిని అడుగకమునుపే మీకు అక్కరగా నున్నవేవో ఆయనకు తెలియును (మత్తయి 6:5-8).

మన క్రొత్తనిబంధనలో ప్రాముఖ్యముగా వేషధారులెవరనగా శాస్త్రులు మరియు పరిసయ్యులు కనిపిస్తారు. వారు ఏమి చేసేవారంటే ఆ రోజులో గురు, శని వారములు సంత జరిగెడివి. ఆ 2 దినాలు వీరు ఉపవాసముండి ముఖమునకు బూడిద పూసుకొని మరి సంతవీధుల్లో తిరిగేవారట. ఎందుకనగా ఆ 2 రోజులు సంత జరిగే సమయములో అనేకులు గుంపులు గుంపులుగా కూడి వస్తారు. అప్పుడు వీరిని చూసి వారందరు వీరు ఉపవాసము చేస్తున్నారని అనుకోవాలని వీరు ఆ 2 దినములనే ఎంచుకొనేవారట.

అయితే ఈ రోజుల్లో మనం ఎలాంటి ప్రార్థనను, ఉపవాసమును చేస్తున్నామో ఆలోచించుకోవాలి. నీ గదిలోనికి అని వాడబడింది అనగా నీవు ఒక్కదానివే లేక ఒక్కడవే ఏకాంతముగా తలుపు వేసుకొని దేవునితో సమయాన్ని గడపాలి. అది కూడా అన్యజనులవలే వ్యర్థమైన మాటలన్ని కూడా దేవుని యెదుట మనం పలుకకూడదు. బహు జాగ్రత్తతో, భయముతో ఏమి మాట్లాడుచున్నామో

గ్రహించుకొని ఆయనకు ప్రార్థన చేయాలి. అంతే కానీ నేను రోజుకు ఇన్ని మారులు ప్రార్థన చేస్తాను అని చాలామంది అందరికి గొప్పగా చెప్పుకుంటూ వుంటారు అది వేషధారణ.

మీరు ఉపవాసము చేయునప్పుడు వేషధారులవలె దు:ఖముఖులై యుండకుడి; తాము ఉపవాసము చేయుచున్నట్టు మనుష్యులకు కనబడవలెనని వారు తమ ముఖములను వికారము చేసికొందురు; వారు తమ ఫలము పొందియున్నారని నిశ్చయముగా మీతో చెప్పుచున్నాను. ఉపవాసము చేయుచున్నట్టు మనుష్యులకు కనబడవలెనని కాక, రహస్యమందున్న నీ తండ్రికే కనబడవలెనని, నీవు ఉపవాసము చేయునప్పుడు నీ తల అంటుకొని, నీ ముఖము కడుగుకొనుము. అప్పుడు రహస్యమందు చూచుచున్న నీ తండ్రి నీకు ప్రతిఫలమిచ్చును (మత్తయి 6:16-18).

ప్రియులారా ఈ రోజుల్లో కూడా పరిసయ్యులను, శాస్త్రులను పోలినవారు ఉన్నారు అనుటలో ఏ సందేహం లేదు. ఎందుకనగా చాలామంది ఉపవాసము చేస్తారు. శుక్ర లేక శనివారములలో అయితే వారు ఎందుకు ఉపవాసము చేస్తారో మరియు ఎన్నివారములు ఉపవాసము చేస్తారో అందరికి చెబుతారు. కారణమేమనగా వీరు ఎంత భక్తిపరులో అందరికి తెలియాలని.

ప్రియసోదరీ దేవుడు కొరుకొనేది ఇటువంటి భక్తిని కాదు. ఎందుకనగా ఆయనకు వేషధారణ నచ్చదు. పైకి మనుష్యులకు కనిపించే ప్రార్థన, భక్తి మనం చేయకూడదు.

ఎందుకనగా అది దేవునికి మనకు మధ్య వుండవలసిన బంధం. మన ప్రార్థనలో దేవుడు చూసేది యదార్థత మరియు హృదయశుద్ధి అంతే కానీ మనం ఎన్ని గంటలు ప్రార్థన చేస్తామో దానిని బట్టి ఆయన లెక్కించువాడు కాడు. మనం పరిశుద్ధముగా నీతిగా జీవిస్తూ ప్రార్థించినప్పుడే ఆ ప్రార్థనను దేవుడు లక్ష్యపెడతాడు అంతేకానీ అసూయ, ద్వేషములు మనస్సుయందు పెట్టుకొని చేసే ప్రార్థనను ఆయన లక్ష్యపెట్టడు.

ప్రియులారా మనం అన్యజనులవలే వేషధారణతో కూడిన భక్తిని చేయకూడదు. ఎందుకనగా వారు ఇతరులకు కనబరుచుకొనుటకే చేస్తారు. కానీ మనం అలాగున కాదు మన యదార్థతను మన భక్తిని ఆయన యెదుట మనం పెట్టి ప్రార్థించేవారముగా మనం ఉండాలి. అప్పుడే దేవుడు మన ప్రార్థనలకు జవాబునిస్తాడు.

హృదయశుద్ధిగలవారు ధన్యులు; వారు దేవుని చూచెదరు (మత్తయి 5:8).

# MANIFESTED

1) వ్యక్తము, తెలియజేయు, అగుపరచు, స్పష్టముగా చూపించు, బయటపెట్టు

Ex: 1) ఒకని కోపము అతని కఠినమైన మాటలలో అగుపరచు

2) ఒకని పిసినితనము అతడు ఇచ్చుటలో అగుపరచు

3) MANIFESTED (Greek -Phaneroo) కనుపరచు ప్రత్యక్షపరచు

Ex: 4) యోహాను 2:11 యేసుయొక్క దైవత్వపు లక్షణములు నీళ్ళను ద్రాక్షారసముగా మార్చుటవలన ప్రత్యక్షమాయెను

5) యేసుయొక్క దైవత్వపు లక్షణములు ఆయన నీళ్ళపై నడుచుటవలన ప్రత్యక్షమాయెను

6) చనిపోయిన లాజరును లేపుటవలన ఆయన దైవత్వపు లక్షణములు ప్రత్యక్షమాయెను

ఆ వాక్యము శరీరధారియై, కృపాసత్య సంపూర్ణుడుగా మనమధ్య నివసించెను; తండ్రివలన కలిగిన అద్వితీయ కుమారుని మహిమవలె మనము ఆయన మహిమను కనుగొంటిమి (యోహా. 1:14).

అతడు ఈ సంగతులను గూర్చి ఆలోచించుకొనుచుండగా, ఇదిగో ప్రభువు దూత స్వప్నమందు అతనికి ప్రత్యక్షమై - దావీదు కుమారుడవైన యోసేపూ, నీ భార్యయైన మరియను చేర్చుకొనుటకు భయపడకుము, ఆమె గర్భము ధరించినది పరిశుద్ధాత్మవలన కలిగినది; (మత్త. 1:20)

నిరాక్షేపముగా దైవభక్తిని గూర్చిన మర్మము గొప్పదై యున్నది. ఆయన సశరీరుడుగా ప్రత్యక్షుడయ్యెను. ఆత్మ విషయమున నీతిపరుడని తీర్పునొందెను దేవదూతలకు కనబడెను రక్షకుడని జనములలో ప్రకటింపబడెను లోకమందు నమ్మబడెను ఆరోహణుడై తేజోమయుడయ్యెను (1 తిమో. 3:16).

**జీ**వవాక్యమును గూర్చినది, ఆదినుండి ఏది యుండెనో, మేమేది వింటిమో, కన్నులార

ఏది చూచితిమో, ఏది నిదానించి కనుగొంటిమో, మా చేతులు దేనిని తాకి చూచెనో, అది మీకు తెలియజేయుచున్నాము (1 యోహా. 1:1).

ప్రభువునైన యేసుక్రీస్తు విషయమైన ఆ సువార్తను పరిశుద్ధ లేఖనములయందు తన ప్రవక్తలద్వారా ముందు వాగ్దానము చేసెను (రోమా 1:3).

కాబట్టి ఆ పిల్లలు రక్తమాంసములు గలవారైనందున ఆ ప్రకారమే మరణముయొక్క బలముగలవానిని, అనగా అపవాదిని మరణముద్వారా నశింపజేయుటకును, జీవితకాలమంతయు మరణభయముచేత దాస్యమునకు లోబడినవారిని విడిపించుటకును, ఆయన కూడ రక్తమాంసములలో పాలివాడాయెను (హెబ్రీ 2:14).

మహిమ:-

1) యెహోవా మహిమ బయలుపరచబడును ఒకడును తప్పకుండ సర్వశరీరులు దాని చూచెదరు ఈలాగున జరుగునని యెహోవా సెలవిచ్చియున్నాడు (యెష. 40:5).
2) ఆయన ముఖము సూర్యునివలె ప్రకాశించెను; ఆయన వస్త్రములు వెలుగువలె తెల్లనివాయెను (మత్త. 17:2).
3) ఆయన మహాత్మ్యమును మేము కన్నులార చూచినవారమై తెలిపితిమి. ఈయన నా ప్రియకుమారుడు ఈయనయందు నేను ఆనందించుచున్నాను అను శబ్దము మహాదివ్యమహిమనుండి ఆయన యొద్దకు వచ్చినప్పుడు, తండ్రియైన దేవునివలన ఘనతయు మహిమయు ఆయన పొందగా (2 పేతు. 1:17)

కృపయు సత్యము

1) బుద్ధి జ్ఞానముల సర్వ సంపదలు ఆయనయందే గుప్తములై యున్నవి (కొల.2:3).
   ఎ) కృప దేవునివలన కలిగినది (క్రీస్తు)
   బి) సత్యము క్రీస్తులో నుండి వచ్చినది దేవుడే సత్యవంతుడు ఆయనను క్రీస్తు ప్రత్యక్షపరచెను.
2) కృపయు సత్యమును రెండూ యేసుయొక్క సేవలో ప్రత్యక్షపరచబడెను.
3) కృప అనగా సిద్ధాంతము గాని, బోధ గాని కాదు. ఇక్కడ కృప అనగా వ్యక్తి.
4) కృప అనగా కృపయే మరియు చట్టము అనగా చట్టమే కృప క్రీస్తువలన ప్రత్యక్షమై ధర్మశాస్త్రము మోషే ద్వారా ఈయబడెను.

<u>యేసుయొక్క ప్రత్యక్షతలు</u> (2 కొరి. 4:10-12)

1) అన్యజనులకు ఆయన ప్రత్యక్షత

2) యోహానుకు ఆయన ప్రత్యక్షత

3) కానాను పెళ్ళిలో ఆయన ప్రత్యక్షత

4) మనకు వాక్యము ద్వారా ప్రక్యక్షత అనుగ్రహించెను  యోహా. 1:1-4,14

చెప్పండి ప్రోత్సహించండి పంపించండి

# ఉచిత బైబిల్ ట్రైనింగ్

## పి.టి. స్కూలునందు

## పురుషులకు, స్త్రీలకు అడ్మిషన్స్ జరుగుచున్నవి

→ 1 సం॥ (D.Th.) లేదా 2 సం॥ (B.Th.) తెలుగు మీడియం బైబిల్ ట్రైనింగ్ కొరకు

విద్యార్హతలు : పదవ తరగతి ఫెయిల్ లేక ఆ పైన

→ 1 సం॥ (D.Th.) లేదా 3 సం॥ (B.B.S. or B.D.) ఇంగ్లీషు మీడియం బైబిల్ ట్రైనింగ్ కొరకు

విద్యార్హతలు : ఇంటర్ ఫెయిల్ లేక ఆ పైన

**(గ్రీకు, ఇంగ్లీషు నేర్చుట మా ప్రత్యేకము)**

**చేతివృత్తులు** : 1) టైపు 2) టైలరింగ్ 3) కంప్యూటర్ 4) టి.వి. & సెల్‌ఫోన్ నేర్పబడును.

→ **నెలకు 5 రోజుల బైబిల్ ట్రైనింగ్**

వయస్సుతో సంబంధం లేదు, సంఘబేధం లేదు, అన్ని మతశాఖలవారికి మా ఆహ్వానం

పెండ్లి అయినవారు, సంఘకాపరులు లేక సువార్తికులకు మాత్రమే

విద్యార్హతలు : పదవ తరగతి లేక ఆ పైన

**ఒరిజనల్ టి.సి. లేదా మార్క్‌లిస్ట్‌గాని తప్పనిసరిగా తీసుకొనిరావలెను**

## అందరికి నెలసరి స్టైఫండ్ రూ.600

**అందరికి ఉచిత భోజనము, వసతి ఏర్పాటుచేయబడును**

క్రీస్తుని ప్రేమ బలవంతము


ఆసక్తి గలవారు ఈ క్రింది చిరునామాను సంప్రదించండి

డైరెక్టర్, పి.టి.స్కూలు, తూరంగి, కాకినాడ-16

సెల్: 9849031095, 9441754711

email: **kedarisetti_2000@yahoo.com**

website: www.preacherstrainingschool.in

# బైబిల్‌విద్యనందు ఆసక్తి కలిగినవారందరికి గొప్ప సువర్ణావకాశం

## దూరవిద్యాభ్యాసము ద్వారా బైబిల్ తర్ఫీదు (డిస్టన్స్ ఎడ్యుకేషన్) సంఘ భేదము లేదు

**మీ ఇంటివద్ద నుండి B.Th. డిగ్రీ పొందవచ్చును**

**కోర్సు వ్యవధి : 18 నెలలు, 4 సెమిస్టర్స్ తెలుగు మీడియం**

**గమనిక** ఇందు జాయిన్ అవుటకు స్త్రీ, పురుషులకు అవకాశము కలదు. ఏ మతశాఖవారైనా జాయిన్ కావచ్చును ఆసక్తి గలవారు మా వద్దకు వచ్చి బుక్స్ కొనుక్కున్నట్లైతే రూ.750 అగును లేక ఈ దిగువ బ్యాంక్‌లో రూ.850 బుక్స్ కాస్ట్ + పోస్టేజ్‌కి పే చేసిన యెడల మిమ్ములను జాయిన్ చేసుకొని మీకు కావలసిన మెటీరియల్ అంతా ఇంటికి పంపించగలము. వివరములకు 9441754711 సంప్రదించగలరు.

**ది సౌత్ ఇండియన్ బ్యాంక్, కాకినాడ**
RTGS Code: SIBL0000126 , అకౌంట్ నెం. 0126053000006977

**Phone Pay or Google Pay No. 9441754711**
**మరియు అడ్రస్ పంపించగలరు**

సెమిస్టర్ పరీక్షలు ప్రతీ సంవత్సరం ఏప్రిల్ ఆఖరి వారము మరియు డిశంబరు రెండవ వారములో జరుగును. పరీక్షలు మూడు రోజులు (మంగళ, బుధ, గురు) జరుగును. ఈ మూడు రోజులు మీకు భోజనము మరియు వసతి ఉచితము.